మొత్తం ఆ గదిలో చేరింది ఆరుగురు.
అందరి చేతుల్లోనూ పేక ముక్కలున్నాయి. వాటితో పాటు వేళ్ల నడుమ సిగరెట్లు నలుగుతున్నాయి. ఒకతను "కౌంట్ రా" అన్నాడు 'షో' అయిపోవటం చూసి

# ఆకలి - అహమూ

## పి. చంద్రశేఖర అజాద్

'ఇంకో రౌండ్ వద్దా?'

'వద్దు. ఇప్పటికి నాలుగు రౌండ్లు య్యాయి. ఒక్క ఆట చెప్ప లేదు. కనీసం డ్రాప్ చేయ లేదు. మిడిల్ డ్రాప్ కంటే తక్కువ కౌంట్ ఇవ్వలేదు. అందుకని ఈ పూటకి ఆట చాలు.

'ఏమో ఇక్కడి నుండి నీ స్టార్ తిరుగుతుందేమో' అంటూ ముక్కలు అందుకోబోయా డతను.

"మీ అందరూ నా దగ్గర డబ్బులు లాక్కోండి. సంతోషమే. ఆట ఇంతటితో ఫినిష్."

"అదేంట్రా బోర్ కదూ!"

"కాదు. సరదాగా మాట్లాడుకుందాం."

రవణ కల్పించుకుని అన్నాడు. "ఆపేద్దాం. మన మిక్కడ సరదాకి చేరాం గాని సంపాదనకి కాదు. అంత సీరియస్‌గా ఆడాలనుకునే వారు క్లబ్బుకి పోవచ్చు. డబ్బులే కావాలంటే రోడ్డు మీద కెళ్లి రాళ్లు అడ్డంపెట్టండి."

"ఓరి నాయనో రవణ గాడు జోకు లేస్తున్నాడు' ' అన్నాడు బోసు.

అందరూ నవ్వారు.

"ఓ.కే. పేకాట బంద్ చేశాం. తిరిగి బోర్ కొడితే ముక్కలు పంచేస్తా. అంచేత బోర్ కొట్టకుండా చూసే బాధ్యత మీదే" అన్నాడు మూర్తి.

"నీ కేంటి బాబూ. పెద్ద లిచ్చిన ఆస్తి వుంది. కూటి కోసం వెతుక్కో నవసరం లేదు. మాకెలా కుదురుతుంది?" అన్నాడు రవణ.

"ఏలకింత కూడుంటే చాలా?" సీరియస్‌గా మూర్తి.

"కష్ట పడకుండా కూడు దొరికితే అంత కంటే ఏం కావాలి?" అన్నాడు రవణ

సుబ్బరాజు అంగీకరించ లేదు.

"మనిషికి బోర్ కొట్టే దాంట్లో మొదటిది వేదాంతం. ఇంత జ్ఞానివి జూదాని కెందు కొస్తున్నట్లు?" అన్నాడు మూర్తి.

తిరిగి అందరూ నవ్వారు. సుబ్బరాజు నవ్వుతూనే అన్నాడు. "మహాత్ము లందరూ మనుసులే. వ్యసనం జీవితావగాహ న్నిస్తుంది. నేర్చుకుంటారా లేదా అనేది వారిష్టం. ధర్మరాజు నుండి వేమన దాకా అందరూ వ్యసనపరులే. మీకు ఓ మహారాజు కథ చెబుతా. ఇందులో నుండి నేర్చుకుంటారో, బోర్ కొడుతుందో నేను చెప్పలేను. తిండి మాత్రమే కావాలనుకుంటే అతను అదృష్టవంతుడు. రెండు ఇది యథార్థ గాథ."

అందరూ చెవులు రిక్కించారు.

* * *

"మహారాజు'కి ఏదో పేరుంటుంది. అది మన కనవసరం. అతను మహారాజే. అతని వయసు యాభై సంవత్సరాలు దాటుతుంది. శరీర మంతా ఓ ప్రత్యేక పదార్థంతో చేసినట్లుగా మందంగా వుంటుంది. ముఖం అలానే ఎండిపోయి పిడచ కట్టినట్లుంటుంది. ఒక్కో సమయంలో అదే ముఖం మీద చిరు జల్లులు పడినట్లుంటుంది.

ఒక్కో రోజు గడ్డం బాగా పెరిగి కనిపిస్తుంది. మరో సారి శుభ్రంగా షేవ్ చేయించి వుంటుంది. అతను 'మహారాజు' మాత్రమే కాదు, 'మహాత్ముడు' కూడా. శరీరం మీద మానం కాపాడే ఓ పాదు పైన పంచె మాత్రం వుంటుంది. అతనో చెట్టు కింద కూర్చుని వుంటాడు. అతని కెదురుగా ఇది వరకు బార్, ఇప్పుడు రెస్టారెంట్ ఉంటుంది."

అందరూ ఆనందంగా వింటున్నారు.

"అయ్యా.. ఆయనకి మట్టమధ్యాహ్నం పన్నెండు గంటల ప్రాంతంలో ముందుగా ఓ చల్లని బాటిల్లో నీళ్లు వస్తాయి. అటు పిమ్మట వారికి విస్తరాకులో పలావ్ వస్తుంది. దాన్ని వారు భోంచేస్తారు."

బోసుకి కోపం వచ్చింది.

"అంటే అడుక్కు తినే వారు భోజనం చేయ కూడదా, పలావు తిన కూడదా?" అన్నాడు.

"ఎందుకు తిన కూడదు?" సుబ్బరాజు.

"మరేంటి నీ కథ?"

"ఆయన్ని చెప్పనీ బోసూ" ఎవరో విసుక్కున్నారు.

"ఏంటి చెప్పేది. ఆడా హోటలుముందు అడుక్కుంటున్నాడు. వచ్చిన డబ్బు వాళ్లకే ఇస్తున్నాడు. అందులో తప్పేంటి?"

"నేను చెప్పను. నువ్వే చెప్పు" అన్నాడు సుబ్బరాజు.

"బోసుగాడి నోరు ముయ్యండిరా" అరిచా రెవరో.

"మధ్యలో డిస్టర్బ చేయొద్దు... అతను అడుక్కు తినే వ్యక్తి కాదు. లార్డ్ కర్జన్‌గారి వియ్యంకుడు. రోజా పలావ్ తినడు. ఒక్కోసారి ఫ్రైడ్ రైస్ తింటాడు. అసలు బేరర్‌తో అతని సంభాషణ విని తీరాలి" గుర్తుకు తెచ్చుకుంటూ అన్నాడు సుబ్బరాజు.



"ఏం తింటావే?" బేరర్.

"ఏం చేశారేంటి?"

"మామూలే."

"చేపలు తెచ్చారా?"

"ఆఁ."

"పులస తినాలనుందో."

"అదిప్పుడు ఎక్కడ తెమ్మంటా?"

"మరేంటి శీలవతేనా.. బొంబిడాయలు రావుగా?"

"రావు."

"చిల్లీ చికెన్ బాగుంటుంది కాని 'గ్రేవ్'

ఉండదు."

"గ్రేవెందుకు కడుపులో మంటకా?"

"ఈ రోజు చేప తినన్లే."

"రొయ్యల కూర తెస్తా."

"మొన్న తెచ్చావ్. మరీ చిన్న సైజు. పెరుగు కప్పు లుండటం లేదా, లూజు తెస్తున్నావ్?"

"లేదు. కప్పు లోదే. నీళ్లు కూల్‌గా వుంటున్నాయా? ఈ రోజుకి చికెన్ తిను."

"అలానే కానీ."

బేరర్ లోపలకి వెళ్లి తెచ్చి ముం దుంచుతాడు. రోడ్ల మీద వాహనాలు తిరుగుతుంటాయి. చెట్టు కానుకుని గోడ. అది రైల్వే వారిది. గోడ కావల మురు క్కాలువ. దాని నానుకుని రైలు పట్టాలు.

కుక్కకి కొంత పెడతాడు. ఇద్దరూ కలిసే భోంచేస్తారు. ఆ శునకానికి అలవా టయిందో, బద్ధకమో గాని ఆ ఎముకల్ని ఆబగా కొరికి తినదు. వాటినలా వదిలేస్తుంది. బహుశా తన నేస్తాలకి. ఒక్క చేపల కూరని మాత్రం సంతృప్తిగా భోంచేస్తుంది. కొన్ని సందర్భాల్లో ఇద్దరికీ ఎక్కు వయ్యాక అక్కడ వదిలేస్తారు. మహారాజు బాటిల్లో నీళ్లు తాగి చేతులు కడుక్కుంటాడు. తిరిగి ఆ బాటిల్ గేట్ ముం దుంచుతాడు. మురు క్కాలవల

గేటు దగ్గర కాపలాదారుడ్ని పిలిచి, సిగరెట్ వెలిగించి అలౌకిక ఆనందాన్ని పొందుతారు. వారి చెంత శునక రాజం విశ్రమిస్తుంది.

సుబ్బరాజు ఆగాడు.

"విషయం అర్థమై పోయింది. కొంత మందికి కొన్ని సెంటిమెం ట్లుంటాయి. వెనకటికి మా వూర్లో ఓ చాక లమ్మాయి వుండేది. ఆమె ఎదురొస్తే ఎలాంటి మొండి పనైనా జరుగుతుం దనుకునే




అటుగా వెళ్తున్న చాలా మంది ఆ వాసనలు పీల్చుకుంటూ తన్మయులైతే, మరి కొందరు మహారాజు కేసి ఆశ్చర్యంగా చూస్తారు.

అతన్తో పాటు ఓ వీధి కుక్క. మరో కుక్కని దగ్గరికి రానీదు. మహారాజు తను తింటూ ఆ

మీద పరిచిన నాప రాళ్ల మీద పవ్వళించి పంచె నుండి ఓ బీడీనో, భుక్తాయాసంగా ఉన్న రోజున సిగరెట్‌నో తీస్తారు. అగ్గి పెట్టె వుంటే పర్లేదు. లేదా

వాళ్ళు. అలాగే ఆ హోటల్ వారికి వాడు లక్కీపాయింట్ వాడికి పెట్టాకే మిగతా వారికి పెడతారు. అంటే ఆ హోటల్ పెట్టే ముందు ఎదురు వచ్చుంటాడు. కలిసొచ్చింది. అందుకే రోజూ నైవేద్యం పెట్టడం'' అన్నాడు రవణ.

"నేనలా అనుకోవటం లేదు'' అన్నాడు సుబ్బరాజు.

"ఎందుకని?''

"ముం దతన్ని చూసి మాట్లాడండి. అతను బాగా బతికి చెడ్డ వ్యక్తిలా వుంటాడు. అతనిలోని రాచ ఠీవిని చూడాలి.''

"ఇంతకీ అతను ఎక్క డున్నాడు?'' అన్నాడు బోసు.

సుబ్బరాజు వివరాలు చెప్పాడు. అందరూ ఆసక్తిగా విన్నారు.

"అయితే ఓ పని చేద్దాం. ఆ మహారాజు వెనక దాగున్న కథ తెలుసుకోవాలి. ఈ సారి కూర్చున్నప్పుడు చెప్పుకుందాం.''

అందరూ అంగీకరించారు.


* * *

"మహారాజుకి పెళ్లి కాక ముందు నుండీ 'స్త్రీ' అంటే ఏమిటో, 'స్త్రీ సుఖం' అంటే ఏమిటో తెలుసుకోవాలనే కోరి కుండేది. అలాంటి కోరిక వాళ్ల నాన్న గారికి లేదు గానీ తాతగారి కుండేది. అందుకు కావల్సిన ఏర్పాట్లన్నీ ఆయన తన గ్రామంలోనే చేసుకున్నాడు. ఆయనకి కూడా మంచి భోజనం ఇష్టం. ఆయ నిష్టాలు ఎలాంటివైనా ఆ గ్రామ పరిధిలోనే వుండేవి. ఆయన గురించి రకరకాల కథలు ప్రచారంలో వుండేవి. అందుకే మహారాజు నాన్న ఓ నిర్ణయం తీసుకున్నాడు.

"నేను కూడా అలాంటి జిజ్ఞాసకు లోనైతే నా పిల్లలు మీసాల వాసన చూసుకోవాల్సిందే. అంచేత పొలాలు పెంచుకు పోవటమే మన పని.''

ఆ పనేచేశాడు. అలాంటి పని చేయటానికి తప్పనిసరిగా చదువుకుని ఉండ నవసరం లేదు- అని కూడా అతనికి తెలుసు కాబట్టి మహారాజు చదువు విషయం గురించి పట్టించుకో లేదు. అందులోనూ మహారాజు చదువు విషయం గురించి పట్టించుకోలేదు. అందులోనూ మహారాజు ఒక్కగా నొక్క కొడుకు. మహారాజుకు తన తాతగారి గురించి వింటున్నప్పుడు శరీరం ఉప్పొంగేది.

"మీ తాతగారిది రాచ పుట్టుకయ్యా బాబూ... ఓహోహో.. ఆయన్ని చూడాలి తప్పించి వర్ణించటం ఎవరికి కుదురుతుంది? మీ నాన్నంటే పిసినారి. రెండుపూట్లా భోంచేస్తాడో లేదో కూడా తెలియదు. మీ తాతగారి ముందు రెండు కోళ్లు కోసి వండితే పక్క నోడికి పులుసు కూడా మిగిలేది కాదు. అందుకే వెండి గిన్నెలో ఆయనకి ప్రత్యేకంగా, మిగతా వారికి వేరుగా పెట్టే వారు. సాయంకాలం అయ్యే సరికి షికారుకి తయారయి పోయే వాడు. పంచె గానీ, చొక్కా గానీ నలిగే దంటావా. ఓ మరక గాని పడే దంటావా - అసలా మీసాలు.. వాటికి స్పెషల్ సంపెంగ నూనె రాసే వాడు. వేళ్లకి ఉంగరాలు ధగధగా మెరిసి పోయేవి. అసలా చెప్పులు ఎక్కడ నుండి తెప్పించే వాడో అందరి చూపులూ అక్కడే. ఆయన ముందు నడుస్తుంటే వెనకాల మనుషులు. అసలా మనిషే వేరు. మారాజు సుఖమంటే ఆయన్ది. ఏం తిన్నాడు, ఏం అనుభవించేడు. అందరూ పుట్టేరు. మీ తాతగారూ పుట్టేరు. ఎప్పుడు పుట్టి ఎప్పుడు చస్తామో తెలియని బతుకులు. మరాయన గురించి ఇప్పటికీ చెప్పుకుంటున్నా రంటే ఆలోచించుకో.''




మహారాజు ఆలోచించుదామనే అనుకున్నాడు. అతనికి ఆలోచించటానికి అవకాశం ఇవ్వని మిత్రులు ఆ తర్వాత కాలంలో చాలా మంది తయా రయ్యారు.

'మీ తాత గారిది గత చరిత్ర. అప్పు డాయన అలా చేసేడంటే చేసేడు. నువ్వూ అలా చేస్తే నీ గొప్పేంటి. ఈ పల్లెటూర్లో వం దెకరా లుంటే ఎవడికి గొప్ప - ఈ నలభై కొంపలకి. అసలు నీ కెంతుంది అనేది కాదు, నువ్వెలా కనిపిస్తున్నావు అనేది చూస్తారు. అస లీ బట్ట లేంటయ్యా... ఆ తల దువ్వటం ఏమిటి? నీ ఫిగర్ మారి పోవాలి. నేను చెబుతున్నా కదా నువ్వింక ఈ వూర్లో ఉండటానికి తగినోడివి కాదు. సిటీకి మారి పోవాలి.'

"వచ్చి ఏం చేయమంటా?'' అన్నాడు మహారాజు.

"చాలా పిచ్చి ప్రశ్న. అక్కడ లైఫ్ ఉంది. సుఖ ముంది. మనూరి తిండి తింటున్నాం. మీ అమ్మ చేతి వంట తిన్నావ్. లేదా చుట్టా లింట్లో, స్నేహితు లింట్లో తిన్నావ్. చైనా వంటకాలు తిన్నావా?''

"లేదు'' ఆశ్చర్యంగా మహారాజు.

"మ రేంటనుకున్నావ్? పలావులో ఎన్ని రకా లున్నాయో తెలుసా? తెలవదు. కోడిని ఎన్ని రకాలుగా వండుకో వచ్చో తెలుసా. అసలీ ప్రపంచ మంటే ఏమిటి? భోజనం. అది ప్రతి పూటా మహా పసందుగా ఉండాలి. కొత్త రుచుల్తో ఉండాలి. అదీ బతుకంటే. మాకైతే అలాంటి అవకాశం లేదు. నీ కోసం మీ బాబు వందల ఎకరాలు సంపాదించి పెట్టాడు. ఇప్పుడు నీకు భోజనం గురించి కదా చెప్పాను. మగాడు ప్రాణం యిచ్చేది మరో రెండు విషయాలకి. ముందు 'మందు' గురించి చెప్పాలి. కంగారు పడిపోకు. ఆచారి గారి మందు గురించి కాదు. అసలా సీసాలు చూస్తేనే 'మత్తు' వస్తుంది. గ్లాసులో వొంపుకుంటే చాలు. పెదాలు ఆనిస్తే చాలు. స్మూత్‌గా హాయిగా జారి పొద్ది. ఆ తర్వాత కారం జీడి పప్పులు నంజుకుంటూ సిప్ చెయ్యి. చికెన్ ముక్క కొరుకు. జపాన్ పంపించే రొయ్యలు తిను. లేదా-రా-వెళ్దాం. సింగపూ రెళ్దాం. కాదంటే అమెరికా వెళ్దాం. నిజం చెబుతున్నా నీ టేబుల్ మీద ఏం పెడతారో తెలీదు. అది పీతనో, కప్పనో. ఇంకా మాట్లాడితే పామునో...''

"పామా?'' ఉలిక్కిపడుతూ మహారాజు.

"అవును బాబూ. పాముల్నే తింటారు. నువు భోంచేస్తావ్. నీకు 'మేజువాణి' కావాలి. అక్కడ అలా కాదు. కాంగో డ్రమ్స్ మోగుతుంటాయి. ఒక్కో ఫిగర్‌ని చూస్తే నీకు మతి పోతుంది. అసలా

శరీరం కాంతే కాంతి. ఒక్కో పిల్ల ఒక్కో రకంగా వుంటుంది. కొందరు బట్టలు కట్టుకుంటారు. కొంత మంది కట్టుకోరు. పాటలు పాడుతుంటే శరీర మంతా విల్లులా వంచేసి... ఇవి చూసి అనుభవించాలి గాని చెబితే అర్థం కావు. అంచేత సుఖం కావాలా? దారిద్ర్యం కావాలా? ఆనందం కావాలా? ఇదిగో ఈ చేలో మట్టి పిసుక్కోవటం కావాలా? ఏం కావాలో నువ్వు వెంటనే తేల్చుకో.'

"వెంటనేనా?" మహారాజు సందిగ్ధం.

"అవును మరి. వెంటనే కాక ఇంకో ఇరవై సంవత్సరాల తర్వాత తేల్చుకుంటానికి నీదగ్గర వయ సుండదు. కోరి కుండదు. నీ వారసు డొస్తాడు. వాడిది రాజ్యంగా వుంటుంది. అంచేత ఏం చేస్తావో నీ ఇష్టం."

మహారాజు ఆలోచించాడు. అంతా దివ్యంగా వుంది. ఒకటే సమస్య. అందుకు నాన్న అంగీకరించడు. దానికి కూడా పరిష్కారం చెప్పారు.

"వ్యాపారం మొదలు పెట్టాలి. ఎకరం తర్వాత ఎకరం అమ్ముకు తింటానంటే కాదంటాడు గాని, డబ్బులు సంపాదిస్తానంటే కాదనడు. ఇన్ని సంవత్సరాలుగా కడుపు కట్టుకొని, నువ్వేమనుకో నంటే గట్లు కలుపుకొని సంపాదించింది క్షణాల్లో... రెండు సంవత్సరాలు తిరిగే సరికల్లా సిటీలో పెద్ద మేడ... దాంట్లో స్వర్గం. జనం కళ్లు పేలిపోవాలి."

"ఇంతకీ ఏం వ్యాపారం?"

"మన ఆనందమే మన వ్యాపారం. మాంసం హొటేలు, మందుల షాపు అంటే బారు. అందులో రాత్రి పూట పాటలూ, డాన్సింగ్‌లూ."

మహారాజు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయ్యాడు.

చకచకా కాలం కదిలింది.

నాన్నని ఎలా అంగీకరింప చేసేడో తెలియదు.. మహారాజు ఆ ఊరికి చివరి సారిగా నమస్కారం చేసేడు.

"నీ పర్సనాలిటీ రాయల్‌గా ఉండాలంటే 'బులెట్' కావాలి. దానికి ఎక్స్ట్రాలు ఫిటింగ్ చేయించాలి. పొందూరు ఖద్దరుతో ఖ్లాకులు కుట్టించాలి. హొటలులో మన కోసం సెపరేట్ సూటుండాలి."

మహారాజు తలూపేడు.

బులెట్ ధగధగలాడుతూ వచ్చింది. సూట్‌లో నల్లటి కర్రతో నిగనిగలాడే డబల్ కాట్ మంచాలు. వాటి మీద మెత్తటి పరుపులు. అక్కడికి ఫ్రెండ్స్ వస్తారు. ఆఫీసర్లు వస్తారు. ఇంకా 'చాలా' మంది వస్తారు. తమ వూర్లో 'ముక్కలు' ఇక్కడ 'కార్డ్స్' అయ్యాయి.

'ది ఫిలాసఫీ ఆఫ్ కార్డ్స్' అనే పుస్తకంలోని సారాన్నే, వివిధ వ్యక్తుల జీవితానుభవాల నుండి అతను ఎంతో జ్ఞానాన్ని పొందాడు. ఆ జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాడు. పరిచయాలు పెరిగాయి. శరీరం కూడా మెల్లగా దళసరి కావటం మొదలుపెట్టింది.

పెళ్లి చేసుకున్నాడు. ఇంట్లో సంసారం చేసినా, చెయ్యక పోయినా భోజనం మాత్రం చేసే వాడు కాదు. ఆమె కూడా వంట మరిచి పోయింది. ఏం కావాలంటే అవి హొటలు నుండి వస్తాయి. భర్త ఇంటికి సరిగా వస్తున్నాడా లేదా అనే దాంతో సంబంధం లేదు. రెండు మూడు బీరువాలు. వాటి నిండా అర అరకీ ఒక్కో రకం చీరలు. ఇంకా సీక్రెట్ అరల్లో బంగారపు నగలు. వాటిని చూసుకోవాలి. చుట్టు పక్కల వారికి చూపించాలి. వాళ్లంతా 'ఆహా, ఓహో' అనాలి. మార్కెట్‌లోకి కొత్త కొత్త వస్తువు లేమొస్తున్నాయో తెలుసుకోవాలి.

మహారాజు దారి మహారాజుది. మహారాణి దారి మహారాణిది.

రోడ్డు మీద చిత్రకారుడు ఎంత అందంగా బొమ్మ గీస్తాడో అంత నిర్దాక్షిణ్యంగా తన పాత గుడ్డతో తుడిచేస్తాడు. అప్పటి దాకా రోడ్డు రోడ్డు కాదు. భగవంతుడు. తుడిచేశాక భగవంతుడు భగవంతుడు కాదు. రోడ్డు.

దాని మీద నుండి మనుషులు నడుస్తారు. ఎద్దు బళ్లు తిరుగుతాయి. బెంజి లారీలు తిరుగుతాయి.

అదిగో అలానే 'మారాజు' జీవితం ఎవరో వేసిన బొమ్మలా ధగధగలాడి పోయింది. దీపం వెలగటానికి చమురు కావాలి. 'మారాజు'కి చమురుకి కొదవలేదు. 'బాబు' సంపాదించిన కొండ లున్నాయి. వాటికి కన్నాలేసి డైనమేట్లు పెట్టాడు.

ఎంతొస్తే అంత. ఎంత దొరికితే అంత. తిరిగి కన్నం... మందు కూరటం - బ్లాస్టింగ్.

కాలం మరి కొంత ముందుకు కదిలితే - 'మారాజు' తుడిచేసిన భగవంతుడి బొమ్మ

మహారాజు రోడ్డు మీదకు విసిరిన కుళ్లిన పండు

ఆయన బతుకు ఇలా 'రోడ్డు' అయిపోవటానికి నడుమ చాలా మంది పైకి పోయారు. కొంత మంది పైకే 'పోయేరు.'

ఫిలాసఫీ అనగా నేమి? ముక్కలు అనగా నేమి?

భోజనం అనగా నేమి?

ఇలాంటి ప్రశ్నలకు బదు లివ్వడానికి 'మారాజు' ఒంటరి వా డయ్యాడు.

"అయ్యా, నీతో నాకు పని లేదు. ఇన్ని రోజులూ యీ బట్టలు చూసుకు బతుకుతున్నా. ఈ నగా నట్రా చూసి బతుకుతున్నా. మరిప్పుడు వాటిని తెగనమ్ముతా అంటే నాకు ను వ్వవసరం లేదు" అంది భార్య.

మహారాజు కోపం తెచ్చుకోలా.

"పోవే" అన్నాడు.

"పోతా" అంది. అన్నాక ఆగలేదు.

మహారాజు ఏకాకి అయ్యేడు.

మిత్రులు లేరు. బంధువులు లేరు. సంపాదించటానికి 'బాబు' లేడు. తన చుట్టూ తిరిగిన 'బ్యూరక్రసీ' లేదు. క్లబ్బుల్లోకి ప్రవేశంలేదు. రోజా ముక్కలు కలిపి అలవాటైన చేతులు. విలవిలలాడి పోయేడు. నోరు తడుపుకోవటానికి 'చుక్క' దొరక్క గిలగిలలాడి పోయాడు. ఎంత బాగా గీసిన బొమ్మయితేనేం, రోడ్డయి పోయాడు.

అప్పుడు కలిగింది బట్ట మీద విరక్తి. జనం

## జోక్

### అయినా అర్థం కాలేదు

తన యువ ప్రేమికుణ్ణి చూస్తే ఆమెకు బహుచోద్యంగా ఉండేది. అతడి భయమూ, బిడియమూ అంతా ఇంతా కాదు. అతడొక రోజున సీరియస్‌గా, "మనం కొన్ని ప్రేమ సంకేతాలు పెట్టుకుంటే భలే సరదాగా ఉంటుంది సుమా! నువు ఉర్థినే తల ఊపితే నేను నీ చేయి పట్టుకునేట్లు, నువ్వు చిరునవ్వు చిందిస్తే నిన్ను ముద్దు పెట్టుకునేట్లు.." అని సూచించాడు

ఆమె పగలబడి నవ్వింది. అయినా ఆ భయస్థుడికి అర్థం కాలేదు.

ఛాయ

మీద విరక్తి. అంతే. అచ్చంగా రోడ్ల మీద, అరుగుల మీదే కాపురం. ఇదంతా ఆ ఊర్లో చెయ్య లేదు. అది బతికి చెడిన ఊరు. అందుకే ఊరు మారాడు. అతన్ని చూసి గుర్తు పట్టినా మనిషిని పోలిన మనుషు లున్నారని సరి పెట్టుకున్నారు."

* * *

సుబ్బరాజు కథనంతో ఎవరూ సంతృప్తి చెందలేదు. ఇంకా ఏదో రహస్యం వుంది. అది కూడా తెలుసుకుంటేనే మహారాజు జీవితం గురించి ఓ అవగాహనకు రాగలుగుతారు. అందుకే సుబ్బరాజుని మరో సారి ఆ వ్యక్తి గురించి తెలుసుకోమన్నారు. మహారాజు భోజనం వెనక కథ ఉంది! దాన్ని తెలుసుకో గలిగాడు సుబ్బరాజు. అతను అలా బజార్లో 'అన్నమో రామచంద్రా' అని తిరుగుతున్నప్పుడు 'దున్నపోతులా ఉన్నా'వని తిట్టిన వారున్నారు. బార్ ముందు నిలబడి ఒకటికి రెండు సార్లు అరిచినప్పుడు దూరంగా తరిమేశారు. అప్పుడు వెనగ్గా వెళ్లి నిలబడితే మసాలా వాసనలు...

"చాలు. ఈ తృప్తి చాలు" అనుకుంటూ కళ్లు మూసుకున్నాడు.

అప్పుడో కారు ఆగింది.

అందులో నుండి ఓ వ్యక్తి దిగాడు. అతని కళ్లకి నల్లటి అద్దా లున్నాయి.

ఆ ఫ్రేమ్ గోల్డ్‌ది. అతని శరీరం మీద నుండి వస్తున్న పరిమళం మహారాజుని తాకింది. అతనో క్షణం పరీక్షగా చూశాడు. తర్వాత లోనకు వెళ్లాడు.

కొద్ది సేపటి తర్వాత ఓ మనిషి వచ్చి పిలిచాడు.

మహారాజు దగ్గరకు వెళ్లాడు. "ముందు పక్కకి రా" అన్నాడు. వెళ్లాడు.

అప్పుడు బాటిల్లో చల్లటి నీళ్లు వచ్చాయి.

ఆ తర్వాత కోడి కూరతో భోజనం వచ్చింది. ఆబగా తిన్నాడు.

"ఇంక వెళ్లు... ఇక నుండి రావద్దు."

తలూపాడు మహారాజు.

భుక్తాయాసం తీర్చుకుంటానికి చెట్టుకి ఆనుకున్నాడు. అంతలోనే బేరర్ నడిచి వచ్చి చెప్పాడు.

"చూడు పెద్దాయనా. ప్రతి రోజూ ఉదయం నీకు భోజనం ఇక్కడే. నీకేం కావాలన్నా అడుగు. భోజనం మాత్రం ఒక్క పూటే. అర్థ మైందా?"

ముందు నమ్మా లనిపించ లేదు. అతను తిరిగి ఆ మాటలే చెప్పాడు. బేరర్ వెనక్కి తిరుగుతుంటే అడిగాడు.

"నాకు భోజనం ఎవరు పెట్ట మన్నారు?"

"అయ్యగారు."

"ఎక్క డున్నారు?"

"లోప లున్నారు."

"ఓ సారి ఆయనకి దండం పెట్టుకుంటా."

"లేదు నిన్ను లోపలకి రానివ్వరు."

"ఆయన దయ."

ఆ రకంగా మహారాజుకి భోజన సమస్య తీరింది. నెల తిరిగే సరికి శరీరంలో మార్పు కనిపించింది. అయినా బట్టలు వేసుకోవాలని అతనికి అనిపించ లేదు.

రాత్రి పూట ఎక్కడ పడుకుంటాడో తెలియదు. చలికీ, వానకీ, ఎండకీ ఎలా తట్టుకుంటాడో తెలియదు. ఆ సిగరెట్లు కొంటాడో, ఎంగిలివో తెలియదు. అతనేం ఆలోచిస్తాడో, ఏం కోరుకుంటాడో తెలియదు.

ప్రతి రోజూ ఎండి పోయిన ఆ చెట్టు కింద కూర్చోవటం, ఎదురు చూడటం, లేదా అరుగుల మీద పడుకోవటం ఇదే అతని దిన చర్య.

ఆ రోజు....

రాత్రి వేళ మహారాజుని పిలుచుకు వెళ్లారు. 'చల్లటి' ఆ గదిలో తన నెందుకు పిలిచారో తెలియక చేతులు కట్టుకున్నాడు. ఎదురుగా ఓ వ్యక్తి తన కేసే చూస్తున్నాడు.

"నన్ను గుర్తు పట్టావా?" అన్నా డతను.

మహారాజు పట్టి పట్టి చూశాడు. అయినా అత నెవరో గుర్తుకు రానే లేదు. అతను నవ్వుతున్నాడు.

"గుర్తు రాటంలా" అన్నాడు.

"నీకు గుర్తు రాదు. ఆ విషయం నాకు బాగా తెలుసు" అని ఓ క్షణం ఆగాడు.

మహారాజు మరో సారి విశ్వ ప్రయత్నం చేశాడు గానీ లాభం లేక పోయింది.


"నీకు ఇది వరకు పెద్ద బారూ, రెస్టారెంట్ ఉండేవి కదూ?"

మహారాజు తల ఊగింది.

ఆ తర్వాత అతను దీర్ఘంగా మాట్లాడాడు. "చాలా సంతోషం. కనీసం అదుందని గుర్తుంచుకున్నావ్. ఎప్పుడైనా ఓ గంట అందులో కూర్చున్నావా? ఏం జరుగుతుందో చూసుకున్నావా? లేదు. ఎవ రెవరు ఎంతెంత తాగుతున్నారో, తింటున్నారో నీకు తెలియదు. తెలిసిం దొకటే. బులెట్ మీద క్లబ్బులకి తిరగటం, నీ గదిలో మనుషుల్ని చేర్చుకుని తాగటం, తినటం..'

మహారాజు ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"నీకు గుర్తుందా? నువ్వు చాలా మంది మనుషుల్ని పెట్టుకున్నావ్. అందులో కొందరు కొన్ని రూల్స్ పెట్టారు. అందులో మొదటిది ఎవరూ టేబుల్ మీద భోంచేయ కూడదు. ఎవరూ అంటే మీ వాళ్లని కాదు. ఒక్క వంట మాస్టారు తప్ప సప్లయర్స్, క్లీనర్స్ ఎవరూ టేబుల్ దగ్గరకు



రాకూడదు. మిగతా వారందరూ సందుల్లోనో, పొయ్యి పక్కనో ఎక్కడో చోట, ఖాళీ దొరికితే తినాలి. రోజంతా పని చేస్తూ పరుగు తీస్తూ నిలబడే వారు స్తిమితంగా కూర్చొని భోంచేయ కూడదు. చాలా గొప్ప సిద్ధాంతం కనిపెట్టారు. ఓ సారేం జరిగిందో మీకు గుర్తుండదు."

మహారాజు మౌనంగా వింటున్నాడు.

"జన మంతా వెళ్లి పోయారు. అప్పటికే దాదాపు రెండు గంట లయింది. అందరికీ నిద్ర ముంచుకొస్తోంది. వారందరికీ కావలసినవి అందించి నీరసించి పోయిన ఓ సప్లయర్ ఆకలికి తట్టుకోలేక టేబుల్ మీద ఆకు పరుచుకుని అన్నం మాత్రం పెట్టుకున్నాడు. ఇంకా కుర్చీలో కూర్చో లేదు. కూర్చోవాలని కూడా అతను అనుకోలేదు. ఆ అన్నాన్ని ముద్దగా చేసి నోట్లో పెట్టుకోవా లనుకున్నప్పుడు పెద్ద శబ్దం అయింది. నువ్వొచ్చావ్. నీతో పాటు ఇంకెవరో... మీ అందరికీ ఈ దృశ్యం చాలా దుర్మార్గంగా కనిపించింది.

"ఎవడ్రా వాడు?" అని బిగ్గరగా అరిచారు.

అత నింకా నోట్లో ముద్ద పెట్టుకోనే లేదు. మీరందరూ వచ్చేసి, అదో పెద్ద నేరంగా తీర్పు చెప్పుకుని కుర్రాడితో ఆ విస్తరాకు తీయించేశారు. అంటే ఆ సప్లయర్ నోటి దగ్గర కూడు లాగేశారు.

అతను కొద్ది క్షణాలు మహారాజు కళ్లలోకి సూటిగా చూశాడు.

"నీ చివరి మాటలివి. "చంపేస్తా. ఎప్పుడన్నా హాల్లోకి వేస్తే." అతనా మాటల్ని వత్తి వత్తి పలికాడు.

కొద్ది క్షణాల నిశ్శబ్దం.

"చంపటం అంటే నీకు తెలియదు అలా అనటం చంపటమే."

మహారాజు తల దించుకున్నాడు.

"అక్క డున్న పని వారంతా నిర్ఘాంతపోయారు. అయినా కూడా ఎవరూ మాట్లాడ లేదు. ఎందుకో తెలుసా? వారందరూ కూడా ఆ పిడికెడు మెతుకుల కోసం నీ దగ్గర పని చేసే వారు. చాలా మందికి అమ్మలూ, నాన్నలూ, బంధువులూ లేరు. ఇం కొందరికి కుటుంబాలు లేవు. ఎక్కడ పుట్టారో, ఎందుకు ఇళ్ల నుండి పారిపోయి వచ్చారో వారికి గుర్తు లేదు. ఆలోచించుకునే తీరికా వుండదు. నువ్వు వెళ్లిపోయావ్. అందరూ చుట్టూ చేరి బాధ పడ్డారు. ఇంతకూ విషయం తెలుసా?"

మహారాజు తలెత్తి చూశాడు.

"నువ్వు తీసి పారేయించిం దే మిగిలిన అన్నం. తింటానికి అతనికి పిడికెడు మెతుకులు కూడా లేవు."

చాలా సేపు అతను మాట్లాడలేదు.

ఆ రాత్రంతా అతను ఆకలితోనూ, అవమానంతోనూ రగిలి పోయాడు. జీవితాన్ని కాల్చేసుకోవా లనుకున్నాడు. నీ దగ్గరికి వచ్చి నోరారా తిట్టి అడ్డం వచ్చిన వారందరినీ కసి తీరా పొడిచేయా లనుకున్నాడు. తను పేదవాడు. పేదవాడి కోసం పెదవికి చేటు అని అతనికి తెలుసు. అందుకే అవమానాన్ని దిగమింగు కున్నాడు. ఇంకెప్పుడూ ఆ టేబుల్ మీద భోంచేయలే దతను.

కొద్ది క్షణాల నిశ్శబ్దం.

మహారాజు చూస్తున్నాడు.

అతను నవ్వాడు... తెరలు తెరలుగా నవ్వాడు. నవ్వి నవ్వి కళ్ల నీళ్లు తుడుచుకున్నాడు.

"నీ దృష్టిలో సప్లయర్లూ, క్లీనర్లూ మనుషులు కాదు. జీవితం ఇలా మార వచ్చని నీ వనుకోవు. ఒక రోజు నీలాంటి వాడు హోటల్ ముందు నిలబడి నాలుగు మెతుకుల కోసం దేబిరిస్తాడని ఎవ రనుకుంటారు? ఆ రోజు ఎవరి నోటి దగ్గర ముద్దను లాగేశావో అతనే నేను."

మహారాజు కొద్దిగా చలించినా నిర్వికారంగా చూశాడు.

"నేను ఇంత వాడ్ని కావటానికి కారణం 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అని నమ్మటం. ఏ మనిషి నోటి దగ్గరా నాలుగు మెతుకులు జారి పోకూడదు. అలాంటి పని మనిషి చేయ కూడదు. నీ కోసం ఓ ఏర్పాటు చేస్తున్నా...


"ప్రతి రోజూ ఉదయం నీకు ఏది కావాలంటే అది తిను. నీలా నేను అది తిన కూడదు, ఇది తిన కూడదని ఆంక్షలు విధించను. ఎంత కావాలంటే అంత తిను. అయితే అది ఈ గేటు లోపల కాదు. రోడ్డు మీద. అవును రోడ్డు మీదే. నువ్వు బతికినంత కాలం తిను."

అతని గొంతులో ఉద్వేగం.

"పిడికెడు మెతుకుల కోసం మనుషులు ఎందు కంతగా లొంగి ఉంటారో రాజీ పడతారో, ప్రతి క్షణమూ తలుచుకుంటూ తిను. నీ కంటే ముందు నేను పోతాననే దిగులొద్దు. నువ్వు బతికినంత కాలం ఈ మెతుకులు గ్యారంటీ చేసి పోతాను.'

మహారాజు తల వంచుకున్నాడు.

## కిటుకు



తరచు రాత్రిళ్లు కరెంటు పోతుంటుందా? కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు పెట్టిన చోట మెరిసే తగరం కాగితాలు అతికించండి. చీకట్లో గబాలున అందుకోవచ్చు.

"ఇంక నువ్వు వెళ్ల వచ్చు."

మహారాజు బయటికి నడిచాడు."

* * *

"అదీ విషయం" అన్నాడు సుబ్బరాజు.

ఎవరూ వెంటనే మాట్లాడలేక పోయారు.

"నాకు చాలా ఆశ్చర్యం కలుగుతోంది. కోపం కూడా వస్తోంది" అన్నాడు బోసు.

"కోపం ఎవరి మీద?"

"అదే తెలియటం లేదు."

"పోనీ ఆశ్చర్యం ఎవరి పట్ల?"

"ఇద్దరి మీదానూ."

"సో లైఫ్ ఈజ్ కాంట్రడిక్షన్. ఇందులో చాలా తమాషాలు జరుగుతుంటాయి. అందులో కొన్ని ఊహించినవి, మరి కొన్ని ఊహించనివి" అన్నాడు సోమరాజు.

"అది సరే. ఇంతకూ మనిషి ఆకలిని జయించ గలడా? అహాన్ని జయించ గలడా?" అన్నాడు రవణ.

'రెండింటినీ జయించ గలడు. కానీ తాత్కాలికంగా.....నిరంతరం ఆ రెండూ మనిషిని తమ లోపలకి లాక్కు పోతుంటాయి.

అదే సత్యం."

ఎవరూ మాట్లాడలేదు.

పేక ముక్కలు పంచమని గుర్తు చేయలేదు కూడా.

అన్నింటికీ మించి

"మనిషికి విసుగు కలిగించే అంశాల్లో 'వేదాంతం' మొదటిది" అనికూడా అనలేదు!